క్లుప్తంగా

మహిళామణుల పక్షపాతి వైఎస్సార్ సీపీ



ఎన్నికల ప్రచారంలో కల్పనరెడ్డి

కొమరోలు: మహిళామణుల పక్షపాతిగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిందని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పనరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని గోపాలునిపల్లె, భావాపురం, పురుషోత్తమునిపల్లె, తాతిరెడ్డిపల్లె, కె.బొంతపల్లె, హనుమంతరాయునిపల్లె గ్రామాల్లో మూడో రోజు మంగళవారం ఆమె ప్రచారం చేశారు. ఎమ్మెల్యే కేపీ సోదరిలు పద్మ, అరుణ ఇంటింటా ప్రచారం చేశారు. వచ్చే ప్రభుత్వంలో కూడా సంక్షేమ పథకాలు రావాలనుకుంటే తప్పనిసరిగా ఎమ్మెల్యే అభ్యర్థిగా నాగార్జునరెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేపించి గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ సారె వెంటనాయుడు, వైస్ ఎంపీపీ షేక్ మౌలాలీ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బోయిళ్ల జనార్దన్‌రెడ్డి, ఎంపీటీసీలు కామూరి శ్రీనివాసులరెడ్డి, సుభానీ, తిరుమలరాజు, నాయకులు మోహన్‌రెడ్డి, సారె జనార్దన్‌నాయుడు, రవి, శిరీష పాల్గొన్నారు.

తాటిపర్తి తరఫున మరో నామినేషన్



తాటిపర్తి తరఫున నామినేషన్ దాఖలు చేస్తున్న నాయకులు

యర్రగొండపాలెం: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ తరఫున మంగళవారం మరో నామినేషన్ దాఖలైంది. జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, పుల్లల చెరువు జెడ్పీటీసీ వాగ్యానాయక్, వైఎస్సార్ సీపీ నాయకుడు ఎస్.వెంకటరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కందుల సత్యనారాయణచౌదరి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా కొమ్ముల రవి, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా రుద్రపాటి చంద్రబాబు నామినేషన్లు దాఖలు చేశారు.

మాదిగలను వంచించిన బాబు

- ఓటు బ్యాంకుగా వాడుకున్న చంద్రబాబు
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్లు సాలంరాజు, పీటర్ మాదిగ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

యర్రగొండపాలెం: టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మాదిగలను ఓటు బ్యాంకుగా వాడుకుని వంచించాడని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్లు పి.సాలంరాజు, మందాది పీటర్ మాదిగ విమర్శించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చేస్తానంటూ మభ్యపెట్టి 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు.. తమ సమస్యను పూర్తిగా విస్మరించారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదిస్తామని చెప్పిన బీజేపీ కూడా వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టలేదన్నారు. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా మైనార్టీలపై దాడులు ఎక్కువయ్యాయని, మతతత్వాలను రెచ్చగొడుతున్నారని, మహిళలను నగ్నంగా రోడ్ల వెంట తిప్పారని వారు మండిపడ్డారు. టీడీపీ, బీజేపీ రెండు పార్టీలు కూటమిగా మారి ఓట్ల కోసం మాయమాటలు చెబుతున్నాయని, రాష్ట్ర ప్రజలు వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాదిగలను తన సొంత మనుషులుగా చూసుకుంటున్నారని, ఎస్సీ వర్గీకరణ విషయంలో ఆయన స్పష్టమైన హామీ ఇవ్వడం వలన ఆయనకు తమ మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి తన క్యాబినేట్‌లో ఇద్దరు మాదిగలైన ఆదిమూలపు సురేష్, తానేటి వనితకు మంత్రి పదవులిచ్చి మాదిగలను గౌరవించారని గుర్తుచేశారు. ఎస్సీ వర్గీకరణ అంశం సుప్రీంకోర్టులో ఉందని, కోర్టు తీర్పు వెలుబడిన వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టమైన హామీ కూడా ఇచ్చారన్నారు. మాదిగలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలంటే తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌లను వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పల్లెపోగు త్రిపుర మాదిగ, నాగరాజు, చిన్న సుందరయ్య, సుందరయ్య, జయరాజ్, చిన్న బాబు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి 30 గిరిజన కుటుంబాలు



పార్టీలో చేరిన గిరిజనులతో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి ఉడుముల

యర్రగొండపాలెం: పుల్లలచెరువు మండలంలోని నరజాముల తండా పంచాయతీలో 30 గిరిజన కుటుంబాలు మంగళవారం వైఎస్సార్ సీపీలో చేరాయి. వీరికి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉడుముల శ్రీనివాసరెడ్డి వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గిరిజనుల కోసం ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు పంపిణీ చేయడంతో పాటు బ్యాంకు రుణాలు, రైతు భరోసా వర్తింపజేసినందుకు కృతజ్ఞతగా వైఎస్సార్ సీపీలో చేరినట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ఆర్.రెడ్డినాయక్, రవీనాయక్, శ్రీను నాయక్, రమణనాయక్, బాలునాయక్, చంద్రనాయక్, డి.బాలునాయక్, ఆర్.రాములునాయక్, వడిసె పద్మాబాయి, ఆర్.మంత్రూనాయక్, ఎం.హనుమయ్య, ఈదయ్య, పోతురాజు, మరికొంతమంది ఉన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వాగ్యానాయక్, సర్పంచ్ పెద్దబాలునాయక్, నాయకులు మంత్రూనాయక్, పూరు నాయక్, శ్రీను, రాములు, పోతురాజు పాల్గొన్నారు.

మహిళల పక్షపాతి జగనన్న

పొదిలి: అక్కా చెల్లెమ్మల పక్షపాతి జగనన్న అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్నా రాంబాబు కోడలు అన్నా అనూష అన్నారు. పార్టీ ప్రచారంలో భాగంగా మంగళవారం బాప్టిస్టుపాలెం, టైలర్స్ కాలనీల్లో మహిళలతో కలిసి ఆమె ఇంటింటా ప్రచారం చేశారు. మహిళల కోసం పథకాలు అమలు చేసి వారి అభ్యున్నతి కోసం పాటుపడిన జగనన్నను మరో సారి సీఎం అయ్యేలా మద్దతు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నా రాంబాబు, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ మహిళా నాయకులు దోర్నాల వరలక్ష్మమ్మ, సర్పంచ్ మెట్టు రమణమ్మ, మాజీ ఎంపీటీసీ గౌసియా, రాములేటి ఖాదరున్నీసా, తాతా లక్ష్మీ సింధూరి, తాతా హరిత, తాతా మాధవి, మోరా అరుణ, మోరా సుబ్బమ్మ, దేవిరెడ్డి పుష్ప, వరికూటి శిరీష, గుంటూరి అనూరాధ, ఎం.శ్రావణి, ఉడుముల రమణమ్మ, దోర్నాల మౌనిక, దింటకుర్తి ప్రసన్న పాల్గొన్నారు.

సంప్రదాయాల కొనసాగింపునకు సమరసత కృషి

మార్కాపురం: సమాజంలో సంస్కృతి సంప్రదాయాల కొనసాగింపునకు సమరసత సేవా ఫౌండేషన్ కృషి చేస్తోందని మానవతా సేవా సంస్థ కన్వీనర్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి అన్నారు. పట్టణంలోని పాండురంగ స్వామి గుడి కల్యాణ మండపంలో సేవా ఫౌండేషన్ కన్వీనర్ శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లా మహిళా సహ కన్వీనర్ మాధవి, డాక్టర్ వి.వైష్ణవి, ఎస్.సుజాత, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

బూచేపల్లి వెంకాయమ్మ ఇంటింటా ప్రచారం



బూచేపల్లి వెంకాయమ్మ, నందినిలతో కలిసి నడుస్తున్న మహిళలు

కురిచేడు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దర్శి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి తల్లి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, సతీమణి నందినిలు మంగళవారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో వారి వెంట నడిచారు. తొలుత శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు ఆప్యాయంగా వారికి స్వాగతం పలికారు. జగనన్న ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు నేరుగా అందాయని సంతోషం వ్యక్తం చేశారు. దర్గా సెంటర్‌లో బూచేపల్లి వెంకాయమ్మ ఇస్త్రీ చేసి స్థానికులను ఉత్సాహ పరిచారు. సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం జిల్లా కన్వీనర్ షేక్ సైదా, వైస్ ఎంపీపీ అన్నెం అరుణ, మండల జేసీఎస్ కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ఇందూరి పద్మ, ఎంపీటీసీలు బుల్లం వెంకట నర్సయ్య, కానాల శివారెడ్డి, ఆవుల లక్ష్మి వెంకటరెడ్డి, సొసైటీ ప్రెసిడెంటు పోతిరెడ్డి నాగిరెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు ఊట్ల వెంకటేశ్వర్లు, గోగులమూడి లింగారెడ్డి, మర్రి సుబ్రహ్మణ్యం, ఎస్వీ నాగిరెడ్డి, కంభంపాటి కోటయ్య, వెంకట రమణ, సాదం నాసరయ్య, పానుగంటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

93 మంది వలంటీర్ల రాజీనామా



బూచేపల్లికి మద్దతు తెలుపుతున్న వలంటీర్లు



రాజీనామా చేసిన తురిమెళ్ల వలంటీర్‌లు

దర్శి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతూ తమ వలంటీర్ పోస్టులకు మండలంలోని 93 మంది మంగళవారం రాజీనామా చేశారు. రాజీనామా లేఖలను కమిషనర్ మహేష్‌కు అందజేశారు.అనంతరం డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డిని కలిసి తమ మద్దతు తెలిపారు. వైఎస్ జగన్‌మోహనరెడ్డి ముఖ్యమంత్రిని చేసుకునేందుకుకృషి చేస్తామని,దర్శిఎమ్మెల్యేగా డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిలకు విజయం చేకూర్చేందుకు తమ వంతు కృషి చేస్తామని వలంటీర్లు స్పష్టం చేశారు.

కంభం: మండలంలోని తురిమెళ్ల సచివాలయం పరిధిలో పనిచేస్తున్న 22 మంది వలంటీర్‌లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. మంగళవారం ఎంపీడీఓ సయ్యద్ మస్తాన్ వలికి తమ రాజీనామా లేఖలు అందించారు. జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవడం తమ బాధ్యతని, ఎలక్షన్ కమిషన్ రూల్స్‌ను గౌరవిస్తూ వలంటీర్ పోస్టులకు తామంతా స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

దొనకొండ: మండలంలోని చందవరం పంచాయతీలో పని చేస్తున్న 13 మంది వలంటీర్లు, పోలేపల్లిలో పంచాయతీలో ముగ్గురు, పెదన్నపాలెం పంచాయతీలో ఇద్దరు మంగళవారం రాజీనామాలు చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీఓ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ రవిచంద్రారెడ్డికి అందజేశారు.

పొదిలి: జగనన్నకు స్వచ్ఛందంగా మద్దతు తెలిపేందుకు అడ్డుగా ఉన్న వలంటీర్ పోస్టులకు రాజీనామా చేసే వారి సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతోంది. ఈ మేరకు మంగళవారం నగర పంచాయతీ మాదాలవారిపాలెం సచివాలయం పరిధిలో ఐదుగురు వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామాలు సమర్పించారు. దామిరెడ్డి కౌసల్య, దార నందిని భవానీ, దాసరి సురేష్, గుండాల ప్రసాద్, రూబెన్‌లు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓకు అందజేశారు.

తాళ్లూరు(ముండ్లమూరు):దర్శివైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి కోసం మండలంలోని కొర్రపాటివారిపాలెం, తాళ్లూరు 1, 2 సచివాలయాల పరిధిలోని 30 మంది వలంటీర్లు మంగళవారంరాజీనామా చేశారు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ కె.యుగకీర్తికి అందజేసినట్లు తెలిపారు.

ముండ్లమూరు: మండలంలోని శింగనపాలెం సచివాలయం పరిధిలో ఎనిమిది మంది వలంటీర్లు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి కోసం రాజీనామా చేసినట్లు తెలిపారు. మంగళవారం స్థానిక సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి అంజమ్మకు ముందుగా రాజీనామా గురించి తెలియజేసి అనంతరం ఎంపీడీఓ శంకరరావుకి వినతి పత్రాలు అందజేశారు.

అనీష్‌రెడ్డికి బూచేపల్లి అభినందనలు



అనీష్‌రెడ్డిని అభినందిస్తున్న డాక్టర్ బూచేపల్లి

తాళ్లూరు (ముండ్లమూరు): పదో తరగతి ఫలితాల్లో తాళ్లూరు మండలంలో 588 మార్కులతో మొదటి స్థానం సాధించిన ఏబీసీ హైస్కూల్ విద్యార్థి అనీష్‌రెడ్డిని డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుంచే కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. పాఠశాల కరస్పాండెంట్ టి.శ్రీనివాసరెడ్డి, విద్యార్థి బంధువు రమణారెడ్డి ఉన్నారు.

అరవింద విద్యార్థుల సత్తా



వీవీ నాగజ్యోతి



బీవీ స్నేహ

మార్కాపురం టౌన్: సోమవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో అరవింద సమగ్ర విద్యా కేంద్రం విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు పాఠశాల కరస్పాండెంట్ సీహెచ్ వాణి రాధాకృష్ణ తెలిపారు. ప్రకటించిన ఫలితాల్లో వీవీ నాగజ్యోతి 593 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.బీవీస్నేహ588మార్కులు, టి.గీతామాధురి 582 మార్కులు సాధించినట్లు ఆమె పేర్కొన్నారు.మంచిఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ వాణి అభినందించారు.

మెరిసిన గొట్లగట్టు జెడ్పీ విద్యార్థులు



ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

కొనకనమిట్ల: పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో గొట్లగట్టు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 99 శాతం ఫలితాలు సాధించారు. పాఠశాలలో 10వ తరగతికి చెందిన 123 మంది పబ్లిక్ పరీక్షలు రాయగా 122 మంది పాసయ్యారు. వారిలో ఎక్కువగా 500 మార్కులకుపైగా వచ్చిన విద్యార్థులు ఉన్నారు. గుంటూరి బ్రహ్మం, మొలకా చాందినీ, కందుల శైనీలు 564, 562, 559 మార్కులు సాధించారు. 123 మంది పరీక్షలు రాయగా ఒక్కరు తప్ప అందరూ పాసవటంతో విద్యార్థులందరికీ మంగళవారం హెచ్‌ఎం ఎం.విజయలక్ష్మి అభినందన సభ ఏర్పాటు చేశారు.

బూచేపల్లిని గెలిపించాలి



ప్రచారంలో వైఎస్సార్ సీపీ నాయకులు

దొనకొండ: వైఎస్సార్ సీపీ అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డిని, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరుతూ వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారం చేశారు. చందవరం, పోలేపల్లి, లక్ష్మీపురం, రామాపురం గ్రామాల్లో గడప గడపకు వెళ్లి ఓటర్లను ఫ్యాను గుర్తుకు ఓటేయాలని కోరారు. అనంతరం గ్రామాల్లోని బూత్ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. జిల్లా యూత్ అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గుంటు పోలయ్య, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు గఫార్, ఎంపీటీసీ తాల్లూరి నగేష్ పాల్గొన్నారు.